విషయము నెం. **176**

విషయము:- సి.ఇ. - ఉడా - కాన్వెంటు జంక్షను నుండి గోపాలపట్నం పెట్రోలు బంకు వరకు రోడ్డు విస్తరణ - పాలనాపరమైన మంజూరు బోర్డువారి ఆమోదము గురించి.

ooo

విశాఖ నగరాభివృద్ధి సంస్థ వారు మరియు విశాఖ నగరపాలక సంస్థ వారు కలిసి సంయుక్తముగా రోడ్డు విస్తరణ కార్యక్రమము ''కాన్వెంటు జంక్షను నుండి గోపాలపట్నం పెట్రోలు బంకు వరకు'' రూ.165.26 లక్షల అంచనా విలువతో చేయుటకు నిర్ణయించడమైనది.

తదనుగుణముగా కార్పొరేషను వారు ''కాన్వెంటు జంక్షనునుండి కొత్తరోడ్డు వరకు 81.42 లక్షల విలువ కలిగిన పనులు 6500 మీటర్ల పొడవు, మరియు ఉడా వారు కొత్తరోడ్డు నుండి గోపాలపట్నం పెట్రోలు బంకు వరకు రూ.85.84 లక్షల విలువ పనులు 2226 మీ. పొడవు రోడ్డును దశదశాలుగా అభివృద్ధి చేయుటకు నిర్ణయించడమైనది.

నగరాభివృద్ధి సంస్థ, ఉపాధ్యక్షులు వారు మొదటి విడతగా 39.44 లక్షల రూపాయల విలువగల మురుగు నీటి కాల్వల నిర్మాణానికి ది.5-8-92న పాలనాపరమైన మంజూరు చేసినారు. ఉపాధ్యక్షులవారి పై నిర్ణయాన్ని ఉడా బోర్డు వారి ముందుంచి ఆమోదము కోరడమైనది.

విషయము నెం. 176     ఆమోదించి ఖరారు చేయబడినది